# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 251 పేజీలు - 6 శుక్రవారం 02-08- 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయుగలరు. సీనియర్లకు పాధ్రాన్యం. కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




2వ పేజీలో...

ఎస్సీ వర్గీకరణ తీర్పును

## స్వాగతిస్తున్నాం

**ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ అమలు**
**అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన**

హైదరాబాద్, : ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం తీర్పును సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో శాసనసభలో సీఎం కీలక ప్రకటన చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకుని వస్తామని అన్నారు. వర్గీకరణ కోసం గతంలో ఇదే శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చాం. అప్పుడు నాతో పాటు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారు.



ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు

## సుప్రీం ఆమోదం

2వ పేజీలో...

**ఉపకులాల వర్గీరణను సమర్థించిన ధర్మాసనం**
**రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి**
**ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు**

న్యూఢిల్లీ, : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీం కోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ది చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు..



2వ పేజీలో...

ఢిల్లీలో వరుణుడి

## బీభత్సం...

- ఏడుగురు మృతి
- కాలువలో పడ్డ తల్లి, కుమారుడు
- వర్ష ప్రభావంతో విమాన రాకపోకలకు అంతరాయం
- 10 విమానాలు దారి మళ్లింపు
- వర్షాలతో ఈ రోజు స్కూళ్లకు సెలవు
- మరో నాలుగు రోజులు వర్షాలు: ఐఎండీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ వర్ష బీభత్సంతో చిగురుటాకులా వణుకుతోంది. ఎడతెరపి లేకుండా వాన కురవడంతో జనజీవనం ఎక్కడికక్కడే స్తంభించిపోయింది. బుధవారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు వర్షపునీటితో మునిగాయి. కొందరు వరదనీటిలోనే ఉండాల్సి వచ్చింది. మురికినీటి కాలువలో ఓ మహిళ కుమారుడితో సహా పడిపోయింది. వారిద్దరూ చనిపోయారని అధికారులు ప్రకటించారు. వర్ష ప్రభావంతో ఢిల్లీ విమానాశ్రయంలో విమానాలు నిలిపే పరిస్థితి లేదు. 10 విమానాలను దారి మళ్లించారు. 8 విమానాలు జైపూర్, రెండు విమానాలు లక్నోకు డైవర్ట్ చేశారు.



2వ పేజీలో...

మహిళా ఎమ్మెల్యేలపై

**సీఎం వ్యాఖ్యలపై**

## నిరసన

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్..**

**హైదరాబాద్, :** అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. సీఎం ఛాంబర్ ఎదుట ధర్నా చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేశారు. మహిళలను అవమానపరిచన సీఎం రేవంత్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో అసెంబ్లీలో వెల్‌లో బైఠాయించగా.. మర్షల్ వారిని అసెంబ్లీ వెలుపలకు తీసుకువచ్చారు. అనంతరం పోలీసులు వాహనంలో అసెంబ్లీ నుంచి తరలించారు.

## వయనాడ్ విలయ ప్రాంతంలో పర్యటించిన రాహుల్ గాంధీ



వయనాడ్: కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో మృతిచెందిన వారి సంఖ్య 288కి చేరుకున్నది. అయితే ప్రమాదానికి కేంద్ర స్థానమైన చూర్‌మలాలో ఇవాళ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు పర్యటించారు. అక్కడ బాధిత కుటుంబాలను పరామర్శించారు. మెప్పాడిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బాధితులను కలుసుకున్నారు. అక్కడ నుంచి డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీకి వెళ్తున్నారు. మెప్పాడీలో రెండు రిలీఫ్ క్యాంప్‌లు ఉన్నాయి. రాహుల్, ప్రియాంకాలతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపీ కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీ 2019లో గెలుపొందారు. ఆ తర్వాత ఈ ఏడాది ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. కానీ రాయ్‌బరేలీలో కూడా లోక్‌సభస్థానాన్ని నెగ్గడంతో..వయనాడ్ స్థానాన్నిఆయన వదులుకున్నారు. అయితే వయనాడ్ నుంచి ప్రియాంకా గాంధీ ఉప ఎన్నికల్లో పోటీ పడే అవకాశాలు ఉన్నాయి. ఇవాళ ఉదయం 9.30 నిమిషాలకు కన్నూర్ విమానాశ్రయంలో రాహుల్, ప్రియాంకాలు దిగారు. రోడ్డు మార్గం ద్వారా వయనాడ్ వెళ్లారు.

తెలంగాణ కేబినెట్

## సంచలన నిర్ణయం..

**ఆ ఇద్దరికి గ్రూపు-1 ఉద్యోగం**



హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీలో కేబినెట్ భేటీ జరుగుతోంది. ఈ భేటీలో జాబ్ క్యాలెండర్, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, నిఖత్ జరీన్, మహ్మద్ సిరాజ్‌కు గ్రూపు-1 ఉద్యోగం, ఇంటి స్థలాలు వంటి వాటిపై సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. చర్చల అనంతరం నిఖత్ జరీన్, మహ్మద్ సిరాజ్‌కు గ్రూపు-1 ఉద్యోగం, ఇంటి స్థలాలు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించారు. కాగా, ఇటీవల భారత జట్టు టీ20 వరల్డ్ కప్ సాధించిన విషయం తెలిసిందే. కప్ సాధించిన తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన సిరాజ్.. సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. భారత జట్టులో మన రాష్ట్రానికి చెందిన ఆటగాడు ఉండటం గర్వకారణం అని సీఎం ప్రశంసించి.. రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రూపు-1 ఉద్యోగం, ఇంటి స్థలం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన ప్రముఖ బాక్సర్ నిఖత్ జరీన్‌కు సైతం ఇంటి స్థలం, గ్రూపు-1 ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ కేబినెట్‌లో ఈ అంశాలపై నిర్ణయం తీసుకున్నారు.



2వ పేజీలో...

మూడు దశాబ్దాల పోరాటానికి

## దక్కిన విజయం

**అమరులైన మాదిగ పోరాటా యోధలకు అంకితం**
**ఈ తీర్పుతో న్యాయం మా వైపు ఉందని రుజువైంది**
**పోరాటంలో సహకరించిన అందరికీ మా కృతజ్ఞతలు**
**మీడియా ముందు భావోద్వేగానికి గురైన మందకృష్ణ**



దుమ్మురేపుతున్న..

## జనసేన

**విజయవాడ, : ఏపీ పొలిటికల్ హిస్టరీలో జనసేనది ప్రత్యేక స్థానం. మొన్నటి వరకు ఫెయిల్యూర్ పార్టీ. కానీ ఈ ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించడంతో జనసేన పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన పార్టీ అభ్యర్థులు గెలవడమే కాదు.. ఏపీలో ఎన్డీఏ కూటమి గెలుపునకు కూడా పవన్ కళ్యాణ్ కారణమని నేషనల్ మీడియాలో ప్రత్యేక కథనాలు వచ్చాయి. ప్రధాని మోదీ అయితే పవన్ కాదు.. తుఫాన్ అంటూ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ స్టామినాను జాతీయ స్థాయిలో పెంచారు. 2014 ఎన్నికల నాటికి ఆవిర్భవించింది జనసేన. కానీ ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. రాష్ట్రంలో టిడిపికి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు...**

2వ పేజీలో...

సుప్రీం తీర్పును

## స్వాగతిస్తున్నాం

హైదరాబాద్, : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదని చెప్పారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని తెలిపారు. ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలన్నీ ఓట్ల రాజకీయం చేశాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఒకే పార్టీలో వర్గీకరణకు మద్దతుగా ఒక వర్గం.. వ్యతిరేకంగా ఓ వర్గం వాదనలు వినిపిస్తూ ఎస్సీలను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాత్రమే ఎస్సీ వర్గీకరణలో మిగతా పార్టీల మాదిరిగా ఒకే పార్టీలో మేము రెండు వాదనలు వినిపించలేదన్నారు. ఒక్క కేసీఆర్ గారు మాత్రమే ఈ అంశాన్ని రాజకీయకోణంలో కాకుండా సామాజిక న్యాయ కోణంలో ఆలోచించారన్నారు. తెలంగాణ డిమాండ్ ఎంత న్యాయమైనదో.. ఎస్సీ వర్గీకరణ కూడా అంతే న్యాయమైన డిమాండ్ అని కేసీఆర్ గారు భావించారని చెప్పారు.



2వ పేజీలో...

**ఉద్యమానికి...వర్గీకరణకు మా పూర్తి మద్దతు**
**ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి**
**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి**

# దుమ్మురేపుతున్న జనసేన



మొదటిపేజీ తరువాయి...

పవన్. రెండు చోట్ల మద్దతిచ్చిన వారే గెలిచారు. 2019 ఎన్నికల్లో ప్రత్యేక పరిస్థితుల్లో ఎవరికి వారే ఒంటరిగా పోటీ చేశారు. జనసేన ఒకచోట మాత్రమే గెలిచింది. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ ఓడిపోయారు. దీంతో జనసేన అంటేనే ఒక రకమైన ప్రచారం ప్రారంభమైంది. అదొక పార్టీయేనా అని ఎగతాళి చేసిన వారు సైతం ఉన్నారు. ముఖ్యంగా వైసీపీ నేతలు జనసేన విషయంలో హేళనగా మాట్లాడేవారు.కానీ ఈ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది జనసేన. పొత్తులో భాగంగా 21చోట్ల పోటీ చేసి విజయం సాధించింది. శత శాతం విజయాన్ని నమోదు చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలో జనసేనకు ఉండే అభిమానులు సంఘటితం కావడం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. ఇప్పుడు మరో రికార్డుకు దగ్గరగా ఉంది జనసేన. పది లక్షల సభ్యత్వ నమోదు దాటడం విశేషం.పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం పై నాయకత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఈ నెల 18 నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభించారు. అయితే వారం రోజుల వ్యవధిలోనే 10 లక్షల సభ్యత్వాలు నమోదు కావడం విశేషం. అందుకే ఈ సభ్యత్వ నమోదు గడువును పెంచింది జనసేన. మరో వారం రోజులపాటు సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఈ మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రతి నియోజకవర్గంలో 5000 మంది క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జనసేన విజయం సాధించిన నేపథ్యంలో ఈ ఏడాది సభ్యత్వ నమోదు సంఖ్య పెరగడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలతో పాటు తెలంగాణలో కూడా సభ్యత్వాలు జరుగుతున్నాయి. అయితే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి వర్షాలు అడ్డంకిగా నిలిచాయి. అందుకే వారం రోజులు పాటు గడువు పెంచారు.వాస్తవానికి జనసేన ఆవిర్భావం నుంచి సభ్యత్వ నమోదు కొనసాగుతోంది. ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం పెరగడం, ద్వితీయ శ్రేణి క్యాడర్ పెరగడం కారణంగానే సభ్యత్వ నమోదు చురుగ్గా సాగుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జనసేనకు 21 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.ఇద్దరు ఎంపీలు కూడా కొనసాగుతున్నారు. జనసేనకు మూడు మంత్రి పదవులు దక్కాయి. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా, ఆరు కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైసీపీ నుంచి జనసేనలో చేరికలు పెరిగే అవకాశం ఉంది. కానీ గెలిచి 50 రోజులు కూడా దాటకపోవడంతో ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. అయితే మున్ముందు చేరికలు పెరిగే అవకాశం ఉంది. అదే జరిగితే జనసేన బలం అమాంతం పెరగనుంది. ఏదిఏమైనా క్షేత్రస్థాయిలో జనసేన బలం పెరుగుతుండడం విశేషం.

# మూడు దశాబ్దాల పోరాటానికి దక్కిన విజయం

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ,: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్వాగతించారు. కీలక తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబు ఇలా చాలామంది సహాయం చేశారని గుర్తు చేశారు. ఈ విజయం కోసమే 30 ఏళ్లుగా పోరాటం చేశాం. ఎందరినో ఉద్యమకారులను కోల్పోయామన్నారు. అయినా పట్టువదలకుండా ఉప వర్గీకరణ సాధించుకున్నామని అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు చాలా మంది ప్రయత్నాలు చేశారని ఆరోపించారు.అయితే ఇదిఒకరి గెలుపోఇంకొకరి ఓటమో కాదన్నారు. దళితుల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు.రానురాను ప్రభుత్వ రంగాల్లో వర్గీకరణ పరిధి తగ్గిపోతుందని అది పెంచేందుకు అందరి నాయకులు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వర్గీకరణచేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ స్పందిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. మీడియా ఎదుటే ఆయన కంటనీరు పెట్టుకున్నారు. 'మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించింది. ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకున్నారు. వర్గీకరణ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నాం. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మందకృష్ణ మాదిగ కోరారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని మరోసారి గుర్తు చేశారు. త్వరలో విజయోత్సవ సభ.. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞత సభలు ఉంటాయని మందకృష్ణ వెల్లడించారు.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...

అందుకే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసిన సంగతిని గుర్తు చేశారు. స్వయంగా సీఎం హోదా లో కేసీఆర్ గారు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీకి ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ లేఖ ఇచ్చారన్నారు. ఎస్సీ వర్గీకరణ నా బాధ్యత అని కూడా కేసీఆర్ గారు చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్రాలకే అధికారం ఇవ్వాలని కూడా కేసీఆర్ గారు గతంలో కోరారన్నారు. ఇప్పుడు గౌరవ సుప్రీంకోర్టు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసిందని చెప్పారు. ఎస్సీ లకు సంబంధించిన ఉప కులాల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియ ను ప్రారంభించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున ప్రభుత్వానికి మా సహకారం ఉంటుందన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు

# పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

### వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, :** ఒకే విధమైన మొక్కలు కాకుండా వివిధ రకాల పూల మొక్కలు కూడా నాటాలి పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు సంపూర్ణ సౌకర్యాలను కల్పించేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం రామడుగు మండలం చిప్ప కుర్తి, వెంకట్రావు పల్లి గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించడంతో పాటు మొక్కలను నాటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా సంపూర్ణ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు గాని లేకుండా చూసుకోవాలని. తరగతి గదిలో గాలి వెలుతురు బాగా ఉండాలని, అవసరమైన గదులలో అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయం, తరగతి గదులలోని విద్యార్థులను పలకరిస్తూ, వారి



పాఠాలను గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు వారి పుస్తకాలలో నుండి పలు ప్రశ్నలను వేస్తూ వాటిని చదవడం, వ్రాయడంలో విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలను కూడా నివృత్తి చేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్ లో వ్రాయడం, చదవడంలో ఇబ్బందులు ఎదురు కాకుండా స్మార్ట్ ఫోన్ లో వర్డ్ వెబ్ లాంటి వాటిని వాడుకోవాలని సూచించారు. పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తరగతి గదిని సందర్శించి అక్కడి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అంతకుముందు రామడుగు రైతు వేదిక వద్ద గల నర్సరీని పరిశీలించి, చిప్పకుర్తి, వెంకట్రావ్ పల్లి గ్రామాలలో 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించడంతో పాటు మొక్కలను కూడా నాటారు మొక్కలను సంరక్షించే చర్యలను చేపట్టాలని సూచించారు. కేవలం పండ్ల మొక్కలను మాత్రమే కాకుండా వివిధ రకాల పూల మొక్కలను సైతం నాటాలన్నారు. అనంతరం గాయత్రి పంప్ హౌస్ ద్వారా జరిగే నీటి విడుదలను పరిశీలించి, స్టడీ టూర్ లకు వెళ్లే విద్యార్థలను ఆహ్వానించి వారికి నీటి పంపిణీ గురించిన విషయాలను తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడిఓ రాజేశ్వరి, మండల విద్యాధికారి వేణు కుమార్, హెచ్.ఎమ్. పద్మజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మల దహనం

హైదరాబాద్: మహిళలను అగౌరవపరిచే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీ లో ఉండదని కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవించిన సబితా ఇంద్రారెడ్డికి ఆ విషయం తెలియద అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలక ఉపేందర్ రెడ్డి అన్నారు. కొత్తపేట చౌరస్తాలో ఎమ్మెల్యేలు కేటీఆర్,సబితా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చిలక ఉపేందర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఓ దళిత వ్యక్తి అయిన బట్టి విక్రమార్క ని కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ లీడర్ గా చేస్తే సబితా ఇంద్రారెడ్డి 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ జైన్ చేవడానికి ముఖ్య పాత్ర పోషించిందని ఉపేందర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి మళ్లీ అవమానించారని అనడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ అవమానపరిచే విధంగా మాట్లాడలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు గౌరవం ఇస్తుందని తెలిపారు.

# మహిళా ఎమ్మెల్యేలపై సీఎం వ్యాఖ్యలపై నిరసన..

మొదటిపేజీ తరువాయి...

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పద్మారావు గౌడ్‌తో పాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తో పాటు పలువురి సభ్యులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. శాసనసభలో విపక్షం గొంతునొక్కారన్నారు. ఎన్నిసార్లు కోరినా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇన్ని ఆంక్షలు లేవని, తెలంగాణ ఉద్యమంలో లేని ఆంక్షలు శాసనసభలో చూడడం దురదృష్టకరమన్నారు. ఇవాళ ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందన్నారు. ముమ్మాటికి ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని.. అప్పటి వరకు విడిచిపెట్టేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మరోవైపు శాసనసభలో మూడుగంటలుగా నిల్చొని ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కోవ లక్ష్మి, సునీతా లక్ష్మారెడ్డి నిరసన తెలిపారు. సీఎం క్షమాపణలు చెప్పే వరకు నిరసన కొనసాగిస్తామని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...

గత ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పింది. అలా తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేశారు. డిసెంబర్ 3, 2023న ప్రజాప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ ను దిల్లీకి పంపించాం. న్యాయ కోవిదులతో చర్చించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది. సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి ఏబీసీడీ వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేస్తాం. దీనికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేస్తాం. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను అని సీఎం కోరారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ, మాల ఉప కులాలకు వర్గీకరణకు వాయిదా తీర్మానం ఇస్తే గత ప్రభుత్వం సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# ఢిల్లీలో వరుణుడి బీభత్సం..

మొదటిపేజీ తరువాయి...



తూర్పు ఢిల్లీలో గల ఘాజిపూర్‌లో విషాదం నెలకొంది. తనూజ కుమారుడితో కలిసి వార సంతలో కూరగాయాలు కొనేందుకు వచ్చింది. వారిద్దరూ ప్రమాదవశాత్తు మురికినీటి కాలువలో పడిపోయారు. ఆ నాలలో పడి చని పోయారు. ఆ నాలా నిర్మాణంలో ఉందని పోలీసులు వివరించారు. దాని లోతు 15 ఫీట్ల వరకు ఉంటుందని, వెడల్పు ఆరు ఫీట్లు ఉందని పేర్కొన్నారు. చనిపోయిన ఇద్దరు మృతదేహాలను వెలికి తీశామని తెలిపారు. వర్ష ప్రభావంతో మరో ఐదుగురు కూడా చనిపోయారు. వర్ష ప్రభావంతో గురువారం ఢిల్లీలో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి అతిషి ప్రకటన చేశారు. ఢిల్లీలో మరో నాలుగు రోజులు వర్ష ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటన చేసింది. ఆగస్ట్ 5వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడుతుందని తెలిపింది. భారీ వర్షాలతో సబ్జీ మండి ఏరియాలో ఓ ఇళ్లు కూలిపోయింది. ఆ ఘటనలో ఒకరు గాయపడ్డారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు. వర్షాలతో ఇబ్బంది కలుగకుండా సహాయక చర్యలు చేపట్టారు. వసంత్ కంజ్‌లో గోడ కూలి ఓ మహిళ గాయపడింది. దర్యాగంజ్‌లో ఓ ప్రైవేట్ పాఠశాల గోడ కూలింది. కారు పార్కింగ్ ఏరియాలో పడటంతో అక్కడున్న కారు దెబ్బతింది. ఆ వీడియోను షేర్ చేయడంతో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

మొదటిపేజీ తరువాయి...

వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు..ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా.. వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకు పెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం‘ అనిసీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ, ఎస్టీలో ఉపవర్గీకరణనుసమర్థించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామని అన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచిన వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నామన్నారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు కూడా సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని చెప్పారు. వర్గీకరణ కోసం ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని చెప్పారు. అనుకూల తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానని గుర్తుచేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉవవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి. ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

## సంపాదకీయం

# సమగ్ర అభివృద్ధికి ఆక్సిజన్ రిజర్వేషన్లు

భారత రాజ్యాంగం దేశంలో అత్యంత వెనుకబడిన, అణచివేయబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, ఆర్థికంగా బలహీ నుల అభివృద్ధికి రిజర్వేషన్ల విధానం ద్వారా ఎంతో దోహదం చేసింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాలయాల అడ్మిషన్లు వంటి ప్రక్రియల్లో ఆయా వర్గాల ప్రవేశం సుగమమై వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల్లో విస్తృతమైన మార్పులు వచ్చినవి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రిజర్వేషన్ల వ్యవస్థను రద్దు చేయాలన్న ఉద్దేశంలో భాగంగా బీజేపీ తన పదేళ్ల పాలనలో వందకు పైగా ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో అమ్మివేసింది. దేశంలో ముస్లింల సామాజిక వెనుకబాటుతనం ముస్లిం రిజర్వేషన్ల అవసరాన్ని తప్పనిసరి చేస్తున్నది. మన దేశంలో ముస్లింలు భారతీయ మూల సూత్రాలైన ఏకేశ్వరోపాసన, గురు పరంపర, అగ్నిపూజ, నాట్యం, సంగీతం వంటి అంశాలను అనుసరించే సూఫీ మార్గాన్ని అనుసరించేవారు, అంతేకాక, అధికులు పాస్మాండ ముస్లింలు. ముస్లింల స్థితిగతులపై నియమించబడిన రాజీందర్ సచార్, సుధీర్ కమిటీలు ముస్లింలు ఎస్సీ, ఎస్టీల కంటే వెనుకబడి ఉన్నారని తెలిపినాయి. కాబట్టి ముస్లిం రిజర్వేషన్లు అనేవి మత కోణంలో కాకుండా సామాజిక, ఆర్థిక కోణంలో పరిగణించబడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయి. దాదాపు దేశవ్యా ప్తంగా 15శాతం కన్నా ఎక్కువగా ఉన్న ప్రధాన మైనారిటీ వర్గం అయిన ముస్లింలను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావటానికి ఈ రిజర్వేషన్లు దోహదం చేస్తాయి. ప్రభుత్వ సంస్థలు తగ్గితే ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గుతాయి. క్రమంగా రిజర్వేషన్లు నామమా త్రంగా మారతాయి. దీనితో పైన పేర్కొన్న వర్గాలన్నిటికీ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఇది బీజేపీ ఉద్దేశం. కాని కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో అణచివేయబడిన వర్గాల ప్రాధాన్యత పెంచటానికి 2024 ఎన్నికల మేనిఫెస్టోలో రిజర్వేషన్ల పరిమితి 50శాతం కంటే ఎక్కువగా పెంచుతామని ప్రకటించింది. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల అమ్మటం, అనుయాయులకు ఓడ రేవులు విమానాశ్ర యాలు ఇవ్వటం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం మినహా చేసిన అభివృద్ధి ఏమీ లేదు. పైగా ప్రధానమంత్రి మోదీ ఎన్నికల ప్రచారం లో తన స్థాయిని దిగజార్చుకుని ముస్లిం రిజర్వేషన్లు వంటి అంశా లపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయటం దురదృష్టకరం. అంతేగాక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు తగ్గించి ముస్లింలకు 15శాతం రిజర్వేషన్లు ఇస్తుందని మరో అబద్ధపు ప్రచారం ప్రారంభించారు. వాస్తవానికి కాంగ్రెస్ ఎన్నికల పత్రంలో ఎక్కడా వీటి గురించి చర్చలేదు. అయితే భారత్‌లో తీవ్రంగా ఉన్న ఆదాయ అసమానతలను అంచనా వేసి ఆర్థిక విధానాల్లో మార్పులు తీసుకురావడం ద్వారా సంపద సమాన పంపిణీ చేస్తామని, ఆదాయ అసమానతల నిర్మూలన చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో తెలిపింది. ఈ అంశాన్నే మోదీ వక్రీకరించారు. దేశంలో ముస్లింల సామాజిక వెనుకబాటుతనం ముస్లిం రిజర్వేషన్ల అవసరాన్ని తప్పనిసరి చేస్తున్నది. మన దేశంలో ముస్లింలు భారతీయ మూల సూత్రాలైన ఏకేశ్వరోపాసన, గురు పరంపర, అగ్నిపూజ, నాట్యం, సంగీతం వంటి అంశాలను అనుసరించే సూఫీ మార్గాన్ని అనుసరించేవారు, అంతేకాక, అధికులు పాస్మాండ ముస్లింలు. ముస్లింల స్థితిగతులపై నియమించబడిన రాజీందర్ సచార్, సుధీర్ కమిటీలు ముస్లింలు ఎస్సీ, ఎస్టీల కంటే వెనుకబడి ఉన్నారని తెలిపినాయి. కాబట్టి ముస్లిం రిజర్వేషన్లు అనేవి మత కోణంలో కాకుండా సామాజిక, ఆర్థిక కోణంలో పరిగణించబడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయి. దాదాపు దేశవ్యాప్తంగా 15శాతం కన్నా ఎక్కువగా ఉన్న ప్రధాన మైనారిటీ వర్గం అయిన ముస్లింలను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావటానికి ఈ రిజర్వేషన్లు దోహదం చేస్తాయి. రిజర్వేషన్లను 50శాతానికి పెంచాలి అంటే కులగణన తప్పనిసరి. కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జనాభా వివరాలు తెలిసిన తర్వాత తదనుగుణంగా రిజర్వేషన్లు అమలైతే వారి ప్రాతినిధ్యం న్యాయంగా పెరిగి సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుంది. కులగణన ద్వారా ఆయా వర్గాలకు ప్రత్యేకంగా ప్రణాళికలు, విధానాల రూపకల్పన చేయడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. దేశంలో 1931 నాటివి మినహా బీసీ గణాంకాలు అందుబాటులో లేవు. కాబట్టి దేశంలో కుల గణన ద్వారా బీసీ జనాభా లెక్కించడం ద్వారా వారి స్థితిగతులను అంచనా వేయవచ్చు. భారతీయ మూలవాసులు, భూమి పుత్రులు అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి కులగణన తప్పనిసరి అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మూలాల ఆధారంగా శూద్రునిగా ప్రకటించుకుని, వారి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కులగణన ద్వారా వారికి ఖచ్చితంగా తగిన రాజకీయ, ఆర్థిక ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పటం గమనార్హం. రిజర్వేషన్లు, రాజ్యాంగం, కులగణన వంటి అంశాల్లో బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల పట్ల దేశ వ్యాప్తంగా తీవ్ర విమర్శలు ఎదురు కావడంతో బీజేపీ యుటర్న్ తీసుకుని మాట మారుస్తున్నది. ఓబీసీ వ్యతిరేకత వల్ల తమ ఓట్లకు గండి పడుతుందని రిజర్వేషన్లు రద్దు చేసే ఆలోచన లేదని వివరణ ఇచ్చుకుంది. కులగణనకు బీహార్‌లో బీజేపీ అనుకూలంగాను, కేంద్రంలో బీజేపీ వ్యతిరేకంగానూ ఉంటూ రెండు నాలుకల ధోరణి అవలంభించటం సిగ్గుచేటు. దీనికి ప్రధాన కారణం దేశంలో కులగణన వల్ల రిజర్వేషన్ల పరిమితిని పెంచాల్సిన అవసరం బైటపడటం, ఇతర అనేక డిమాండ్లు నెరవే ర్చాల్సి రావటం. స్వంత రాజకీయ ప్రయోజనాల కోసం కులగణ నను బీజేపీ వ్యతిరేకించటం పూర్తిగా ఖండించాల్సిన అంశం. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తరపున రేవంత్ రెడ్డి కులగణనకు సంపూర్ణంగా కట్టుబడి ఉన్నారు. గాంధీ అన్నటు సమగ్ర ఐక్యతే భారతీ యతకు మూలం'. కులగణన ద్వారా రిజర్వేషన్లు పెంచి భారతీయ మూలవాసుల సమగ్ర సమ్మిళిత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది.

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్



హైదరాబాద్, : తెలంగాణలోని ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల రైల్వే తీపి కబురు చెప్పింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. ఎప్పుడో నిజాం కాలంలో ఏర్పాటైన జహీరాబాద్ వయా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గం సెకండ్ లైన్ మంజూరు చేస్తూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని ట్రైన్ ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కొత్త ట్రైన్ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ మార్గం డబ్లింగ్ పనులతో పాటు తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్ వరకు మరో కొత్త ట్రైన్ లైన్ ఏర్పాటుకు ఇటీవల సర్వే పనులు పూర్తయ్యాయి. ఈ మార్గాల్లో ట్రైన్ ప్రయాణికులతో పాటు సరకు రవాణా కోసం తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్‌ను కలుతూ ఈ మార్గాన్ని నిర్మిస్తున్నారు. రూ. 1,350 కోట్ల నిధులతో 75 కి.మీ. పొడవునా ఈ కొత్త రైలు మార్గాన్ని నిర్మించనున్నారు. దీంతో తెలంగాణలోని జహీరాబాద్, బంట్వారం, పెద్దేముల్ మండలాల మీదుగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని కుంచవరం తాలుకా ప్రాంతం వరకు ట్రైన్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన జహీరాబాద్ సిటీకి మరో ట్రైన్ మార్గం కూడా అనుసంధానం కానుంది. జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్-మల్‌చెల్మ గ్రామాలు, కోహీర్ మండలంలోని గొడిగార్‌పల్లి-బడంపేట్ గ్రామాలు, కర్ణాటకలోని కుంచవరం, వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలోని పెద్దేముల్, బొప్పునారం మండలంలోని ఇందూరు, తట్టేపల్లి, గొట్లపల్లి, తాండూరు మండలం కరణ్‌కోట్, మల్కాపూర్, చెల్కటూర్ గ్రామాల్లో కొత్త సేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఇక జహీరాబాద్ మీదుగా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గాన్ని రెండో లైన్‌గా మార్చితే తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య ప్రయాణాలు సాగించేవారికి ప్రయోజనం చేకూరనుంది. ఈ మార్గంలో మొత్తం 270 కి.మీ. పొడవున రెండో లైన్ ఏర్పాటు పూర్తయితే రైళ్ల సంఖ్య కూడా పెరగనుంది. ఈ మార్గంలో 20 స్టేషన్ల మీదుగా అదనపు దూర ప్రాంతాలకు వెళ్లే ట్రైన్లు పరుగులు తీయనున్నాయి. పాత మార్గం కావడంతో భూసేకరణ పెద్దగా అవసరం ఉండకపోవచ్చు. దీంతో త్వరలోనే రెండో లైన్ నిర్మాణ పనులు పట్టాలెక్కనున్నట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారుఈ ట్రైన్ మార్గం నిర్మాణం కోసం ఇప్పటికే ప్రైవేటు ఏజెన్సీ సర్వే పూర్తి చేసింది. ఆ సంస్థ తమ నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు సమర్పించింది. కొత్త ట్రైన్ మార్గంలో గేట్లు అవసరం లేకుండా ఆర్వోబీలు నిర్మించనున్నారు. అండర్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికులను నిర్దేశించిన గమ్యాలకు చేర్చేలా నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ట్రైన్ మార్గాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు చేపడితే రెండు మార్గాలకు మహర్దశ పట్టనుంది.

## శిథిలా అవస్థలో వాటర్ ట్యాంక్

## బిక్కు బిక్కు మంటున్న ప్రజలు

### నిద్ర మత్తులో అధికార యంత్రాంగం



**భూపాలాపల్లి** :జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎమ్మార్వో కార్యాలయం ముందు ఉన్న అటువంటి వాటర్ ట్యాంక్ ఎప్పుడు కులుతుందో తెలవని స్థితిలో ఉంది,దానిని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు బిక్కుబిక్కుమంటున్నచుట్టుపక్కలప్రజలు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తద్వారా వాటర్ ట్యాంక్ ని సాధ్యమైనంత తొందరలోనే మార్మతులు చేయాలని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## కళాకారులకు గౌరవ వేతనం పెంచిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

**కమాన్ పూర్** : ప్రజా ప్రభుత్వం సాంస్కృతిక కళాకారులకు గౌరవ వేతనం పెంచడం పట్ల రామగిరి మండలం బేగంపేటకు చెందిన సాంస్కృతిక కళాకారుడు కొండ్ర వెంకన్న గౌడ్ ప్రభుత్వానికి మంత్రులకు కృతజ్ఞత తెలిపారు. ప్రజపాలనకు కాళాభివందనా లు సాంస్కృతిక సారథి కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి కళాకారులను గుర్తించి గత ప్రభుత్వం 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారికీ స్వరాష్ట్రంలొ తగిన గౌరవం అందించింది గత పది సంవత్సరాలనుండి 24,514 రూపాయల గౌరవ వేతనం ఇచ్చి ఉద్యమ కళాకారులకు తగిన స్థానాన్ని కల్పించింది ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటే ఏంటో నిరూపించుకుంది 583 మంది కళాకారులకు 30 % %ూ=జ% పెంచి 24,514 రూ ఉన్న జీతాన్ని 31,868 రూపాయలకు పెంచి కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపింది కళాకారులకు సముచిత స్థానాన్ని ఇచ్చి సారథి కళాకారుల కుటుంబాలలో వెలుగులు నింపినటువంటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ఆర్థికశాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క కి సంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి ట్రాన్స్ ఫోర్ట్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి పెద్దపల్లి జిల్లా సారథి కళాకారుల పక్షాన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు కోండ్ర వెంకన్న గౌడ్ కాలాభివందనాలు తెలియపరిచడం జరిగినది అదేవిధంగా 2020 నుండి 2024 మార్చి మాసం వరకు పెండింగ్ లొ ఉన్న పి ఆర్ సి కూడా త్వరితగతిన కళాకారుల అకౌంట్లలొ జమచేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోండ్ర వెంకన్న గౌడ్ కోరుకోవడం జరిగింది.

# ఆగస్టు 15 నుంచి 3 పథకాలు

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు నుంచి మరో పథకాన్ని ప్రారంభించనుంది. ఇంటింటికీ వెళ్లి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్నారు... మరో వైపు ఆగస్టు 15న వంద అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. పట్టణ ప్రాంతాల్లో 184 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని మొదట భావించిన ప్రభుత్వం కొన్ని కారణాలతో మొదట వంద ఏర్పాటు చేయాలని మిగిలిన 84 సెప్టెంబర్లో ఏర్పాటు చేయాలని యోచిస్తోంది.పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఐదు రూపాయలకే భోజనం అందివ్వాలన్న సంకల్పంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. వీటి కోసం వివిధ పట్టణాల్లో ప్రత్యేక భవనాలు నిర్మించారు. వైసీపీ హయాంలో వీటిని మూసివేసింది. అన్న క్యాంటీన్లను ఎత్తేసింది. మళ్లీ టీడీపీ ప్రభుత్వం రాగానే అన్నక్యాంటీన్లు ఏర్పాటుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 184 క్యాంటీన్యూ ఒకేసారి ఏర్పాటు చేయాలని భావించారు. కానీ భవన నిర్మాణ పనుల్లో ఆలస్యం కారణంగా ప్రస్తుతానికి పనులు పూర్తైన వంద క్యాంటిన్లు ఓపెన్ చేయాలని నిర్ణయించారు. విద్యాశాఖలో అమలుఅవుతున్న పథకాలకు కొత్త పేర్లు పెట్టాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. ఆ శాఖ మంత్రినారా లోకేష్ కీలకమైననిర్ణయం తీసుకున్నారు. దేశానికి సేవలు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టనున్నట్లు లోకేష్ తెలిపారు. విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. పాజిటివ్ వచ్చిన వాళ్లను వెంటనే క్యాన్సర్ కేంద్రాలకు తరలించనున్నారు. దీని కోసం మూడు ప్రాంతాల్లో ప్రత్యేక క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వైద్యశాఖపై స్పెషల్ ఫోకస్ పెట్టిన చంద్రబాబు ముందుగా క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచాలని భావిస్తున్నారు. పెరిగిపోతున్న క్యాన్సర్‌ను ఆదిలోనే గుర్తించి మెరుగైన వైద్య సాయం అందేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. అందుకే ఇంటి వద్దే క్యాన్సర్ పరీక్షలు చేయనున్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయి. అందుకే ఈ పరీక్షలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. క్యాన్సర్ గుర్తించేందుకు మూడు రకాల పరీక్షలు చేస్తారు. దీనిలో పాజిటివ్ వచ్చిన వాళ్లను గుంటూరు, విశాఖ, కర్నూలులోని ఏదో కేంద్రానికి రిఫర్ చేస్తారు. అక్కడ వాళ్లకు మెరుగైన వైద్యం అందిస్తారు. క్యాన్సర్ తీవ్రంగా ఉంటే వేరే క్యాన్సర్ ఆసుపత్రికి రిఫర్ చేస్తారు. పరీక్షలు చేస్తూనే క్యాన్సర్ రావడానికి ఉన్న మార్గాలేంటీ, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నారు.

# రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో కరెంట్ తిప్పలు !



- అందుబాటులో లేని అత్యాధునిక యంత్రాలు
- పలు విభాగాల్లో వైద్యుల నియామకం
- వివిధ వ్యాధులకు సంబంధించి 250 పడకలు
- ఇటీవల రూ.11.65 కోట్ల విలువైన ఎంఆర్ఐ మిషన్ ఏర్పాటు
- విజయవంతంగా ఆపరేషన్లు
- సేవలు.. మందులు ఉచితం
- కరెంట్ కోతలతో రోగులకు ఇబ్బందులు
- బుగ్గలు పంకలకు మాత్రమే ఇన్వర్టర్లు జనరేటర్లు

అదిలాబాద్ జిల్లా : గత రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నది. నిరుపేదలకు మెరుగైన వైద్యమందించి భరోసానిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో సర్కారు వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగానే ఉండేది. ఇప్పడే ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లాలో వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉండేది. సీజనల్ వ్యాధులు విజృంభించి పల్లె ప్రజలు మంచాన పడాల్సి వచ్చేది. ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే వైద్యసేవలు అందక అనేక మరణాలు సంభవించేవి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ సర్కారు మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యమందిస్తున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 3.4 ఎకరాల విస్తీర్ణంలో రూ. 150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించింది. ఇందులో రూ.80 కోట్లు భవనాలకు, రూ. 70 కోట్లు వైద్య పరికరాలు, ఇతర అవసరాల కోసం వెచ్చించింది. ఈ స్పెషాలిటీలో వివిధ వ్యాధులకు సంబంధించి 250 పడకలు అందుబాటులో ఉంటాయి. ఈ దవాఖానను మార్చి 3న రాష్ట్ర, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీలో వివిధ విభాగాల్లో వైద్య నిపుణులు సేవలు అందిస్తున్నారు. కార్డియాలజీ, న్యూరోలాజీ, యూరాలోజీ, అంకాలజీ, పీడియాట్రిక్ సర్జరీ ఓపీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. వివిధ వ్యాధులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఆధునిక యంత్రాల ద్వారా పేదలకు ఉచితంగా చేస్తున్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి దవాఖానలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు రేడియాలజీ విభాగంలో సిటీస్కాన్, ఎక్స్‌రే, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ. టూడీఈకో, అల్ట్రాసౌండ్‌లాంటి సౌకర్యాలు వస్తాయి. ప్రభుత్వం ఇటీవల ఈ దవాఖానకు రూ. 11.65 కోట్లు విలువ చేసే ఎంఆర్ఐ మిషన్‌ను సైతం మంజూరు చేసింది.

గతంలో జిల్లావాసులకు చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కరీంనగర్, నిజమాబాద్, హైదరాబాద్, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, యావత్‌మల్, వరదాలాంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందేవారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ప్రతి నె లా పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వ స్తుండేది. వైద్యం, ప్రయాణం కోసం వే లాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. రిమ్స్ సూ పర్ స్పెషాలిటీలో వివిధ రకాల వైద్యసేవలు అందుబాటులోకి రావడంతో రోగులకు ఇబ్బందులు త ప్పాయి. వివిధ వ్యాధులకు వైద్య నిపుణుల పర్యవేక్షణలో వేలాది రూపాయాలు విలువ చేసే చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఆధునిక యంత్రాల ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. రిమ్స్‌లో ఆర్థోపిడిక్ విభాగం ఆధ్వర్యంలో మోకాలి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. బ్లడ్‌బ్యాంక్ రక్తదాన శిబిరాలు నిర్వహించి రాష్ట్రంలో ఎక్కువ యూనిట్లను సేకరించి ప్రభుత్వ అవార్డును కూడా సాధించింది. ఈ దవాఖానలో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందుకుగానూ గైనకాలజీ విభాగానికి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు లభించింది. టీఫా యంత్రం ద్వారా గర్భిణులకు వైద్యసేవలు అందుతున్నాయి. ప్రభుత్వం రిమ్స్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం కోసం రూ.20 కోట్లు మంజూరు చేసింది. పల్మోనాలజీ విభాగం ఆధ్వర్యంలో బ్రాంకోస్కోపీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. నేత్ర విభాగం ఆధ్వర్యంలో ఫొటోకోగ్యూలేషన్, గ్రీన్ లేజర్, స్లిట్‌ల్యాంప్‌వంటి అధునాతన యంత్రాలు రావడంతో ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందుతుంది. రిమ్స్ వైద్యకళాశాలకు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎమ్‌సీ) 2022-23 విద్యా సంవత్సరానికిగానూ 38 పీజీ సీట్లకు అనుమతి ఇచ్చింది.

టూడీ ఈకో మిషన్ : ఈ యంత్రాన్ని గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలకు ఉపయోగిస్తారు. గుండె పనితీరు, ఇతర సమస్యలను టూడీ ఈకో పరీక్షల ద్వారా కార్డియాలజిస్ట్‌లు తెలుసుకుంటారు. రూ. 15 లక్షల విలువ చేసే ఈ యంత్రం సూపర్ స్పెషాలిటీ దవాఖానలో అందుబాటులో ఉంది. టూడీ ఈకో పరీక్ష చేయించుకోవాలంటే ప్రైవేట్ హాస్పిటల్స్‌లో రూ. 2 వేలు అవుతుంది. గుండె వైద్య నిపుణులు టూడీ ఈకో పరీక్షలను ఉచితంగా చేస్తున్నారు.

**డిజిటల్ ఎక్స్‌రే :** రూ. 1.17 కోట్ల విలువ చేసే ఈ యంత్రం హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉంటుంది. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడంలో భాగంగా ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో డిజిటల్ ఎక్స్‌రేను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎముకలు, నరాలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఈ యంత్రం ద్వారా ఎక్స్‌రే తీస్తారు. ప్రైవేటు దవాఖానల్లో వేల రూపాయలు విలువ చేసే ఎక్స్‌రేలు ఇక్కడ ఉచితంగా లభిస్తున్నాయి.

**పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం:** ఆదిలాబాద్ రిమ్స్‌లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందిస్తున్నాం. సాధారణ వైద్యసేవలు మొదలుకుని.. వివిధ విభాగాల్లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నాం. మోకాలి మార్పిడి ఆపరేషన్‌ను సైతం విజయవంతంగా చేస్తున్నాం. సూపర్ స్పెషాలిటీహాస్పిటల్‌లో కార్డియాలజీ,న్యూరోసర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ, యురాలజీ, సర్జికల్ అంకాలజీ విభాగంలో వైద్య సేవలు అందుతున్నాయి. అధునాతనయంత్రాల ద్వారావైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రజలుసూపర్ స్పెషాలిటీవైద్యసేవలు వినియోగించుకోవాలి.

# భద్రత లేని బతుకులు




నయా ఉదారవాద విధానాలు కార్మిక హక్కులపైనే కాదు, వారి భద్రతపైనా తీవ్ర దాడి చేస్తున్నాయి. నలుగురి ప్రాణాలను బలిగొని, ఇంకా అనేక మంది తీవ్ర గాయాల పాల్జేసిన అల్ట్రా టెక్ ప్రమాదమే ఇందుకు తాజా ఉదాహరణ. పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా మోడీ ప్రభుత్వం నిరుడు తీసుకొచ్చిన మూడు లేబర్ కోడ్‌లు కార్మికులకు ఉన్న అన్ని రక్షణలను తొలగించేశాయి. చివరికి వారి భద్రతను కూడా ప్రశ్నార్థకంగా మార్చేశాయి. ప్రైవేట్ రంగ పరిశ్రమలు అధిక లాభాల కోసం తక్కువ సిబ్బందితో ఎక్కువ గంటలు పనిచేయించడం, భద్రతా నిబంధనలను గాలికొదిలేసినా పట్టించుకునే నాథుడే లేకపోవడం వల్లే ఈ ప్రమాదాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ఫైనాన్స్ పెట్టుబడికి, బడా పెట్టుబడిదారులకు దాస్యం చేయడంపై ఉన్న శ్రద్ధ, కార్మికుల భద్రతపై పాలకులకు లేదని ఈ పారిశ్రామిక ప్రమాదాల పరంపర తెలియజేస్తోంది. ఎలాంటి రక్షణ చర్యలు, తనిఖీలు లేకపోవడంతో ఫార్మా, సిమెంట్, రసాయన పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ ఫ్యాక్టరీలోని కిలన్ విభాగంలో లైమ్‌స్టోన్, ఐరన్ ఓర్, రెడ్ సాయిడ్‌ల మిశ్రమం లీకవుతోందని, రక్షణ చర్యలు చేపట్టాలని రెండు నెలలుగా కార్మికులు మొత్తుకుంటున్నా యాజమాన్యం పట్టించుకోలేదని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ప్రమాదం గురించి ముందస్తు హెచ్చరికలను సైతం యాజమాన్యం బేఖాతరు చేసిందంటే ఏమనుకోవాలి? బాయిలర్ పేలి, 1300 డిగ్రీల ఉష్ణాన్ని పుట్టించే కెమికల్ మిశ్రమం శరీరంపై పడి కార్మికులు పడుతున్న నరకయాతన మాటలకందనిది! తీవ్రంగా గాయపడిన 16 మందిలో ఇప్పటికే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమాదానికి గురైన కార్మికుల కుటుంబాలకు వెంటనే సమాచారం ఇవ్వడంలోనూ అదే నిర్లక్ష్యం. ఫ్యాక్టరీలో ప్రమాదం దగ్గర నుంచి తాళాలు వేసి యాజమాన్యం పరారయ్యే దాకా ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వం సరిగా వ్యవహరించలేదు. యాజమాన్యాన్ని విడిచిపెట్టి బాధితులపై తప్పుడు సెక్షన్లతో కేసులు పెడుతున్నారు.

పారిశ్రామిక కేంద్రంగా పిలవబడే విశాఖ జిల్లాలో% గత ఐదేళ్లలో 119 ప్రమాదాల్లో 120 మంది కార్మికులు మరణించారు. 2022లోనే 20 మంది మరణించగా, 18 మంది క్షతగాత్రులై మంచంపట్టారు. అనకాపల్లి జిల్లాలో 2021-23 మధ్య 27 పారిశ్రామిక ప్రమాదాల్లో 28 మంది బలయ్యారు. పరవాడ ఫార్మాసిటీలోనే పదేళ్లలో 40 మంది మరణించగా, 152 మంది క్షతగాత్రులయ్యారు. 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మందిని బలిగొనగా, 600 మంది ఆసుపత్రుల పాలయ్యారు. అదే ఏడాది షిప్‌యార్డ్ క్రేన్ కూలి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023లో కాకినాడ జిల్లాలోని ఆయిల్ ప్యాకేజి పరిశ్రమలో 24 అడుగుల ఎత్తున్న నూనె ట్యాంకులో దిగిన ఏడుగురు కార్మికులు బలయ్యారు. అంతకుముందు ఏడాది ఏలూరు జిల్లా అక్కిరెడ్డిగూడెం పోరస్ కర్మాగారంలో ప్రమాదం ఏడుగురి ప్రాణాలు తీసింది.

దేశంలో 2017-20 మధ్య జరిగిన ప్రమాదాల లెక్కల ప్రకారం.. ఏటా 1109 మంది మరణిస్తుండగా, నాలుగు వేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నా% కార్పొరేట్ల సేవలో తరిస్తున్న పాలకుల్లో చలనం లేదు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడం అన్ని అనర్థాలకూ కారణమని అంతర్జాతీయ కార్మిక సమాఖ్య పదేపదే హెచ్చరిస్తున్నా.పాలకుల చెవికెక్కడం లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, కార్మికుల భద్రతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాల శుద్ధి, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విషవాయువుల మోతాదు తగ్గించడానికి గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాల్సిన డెవలపర్ అది తన బాధ్యత కాదన్నట్టు వ్యవహరించారు. ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే జగ్గయ్యపేట, విశాఖ తదితర ప్రాంతాల్లో వంద పడకల బర్న్స్ వార్డుతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి పరిశ్రమలో ప్రతి నెలా తనిఖీలు జరిపి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాద సమయంలో ఇచ్చినట్లే కోటి రూపాయలు చొప్పున పరిహారం ఇచ్చి మృతుల కుటుంబాలను ఆదుకోవాలి. సకల ప్రమాదాలకు మూలమైన కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం కలసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరముంది.

## రత్నమాల అంకిత భావంతో సేవలు అందించారు



జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 1: గణాంక అధికారి పూలరత్న మాల అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించారని ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్ అన్నారు. సిపిఓ కార్యాలయంలో గణాంక అధికారిగా (స్టాటిస్టికల్ అధికారి) విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన పూల రత్న మాలకు బుధవారం సిపిఓ కార్యాలయంలో ఆత్మీయ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఓ శామ్యూల్ మాట్లాడుతూ పూల రత్నమాలముప్పయి దున్నర సంవత్సరాలు సుదీర్ఘ కాలం ప్రణాళిక శాఖకు అమూల్యమైన సేవలు అందించారని తెలిపారు. విధుల పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. నివేదికలు తయారు చేయుటలో చాలా చురుకుగా ఉండేవారని అన్నారు. ప్రణాళిక శాఖ చాలా చాలా ప్రధానమైనదని ఎలాంటి వడిదుడుకులు లేకుండా తనకు అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేసి అధికారుల మన్ననలు పొందారని తెలిపారు. అంకితభావం, ప్రభుత్వం అప్పగించిన లక్ష్యాలను సాదించటలో ఆమె విశేష కృషి చేశారని అన్నారు. ప్రతిఉద్యోగి శాఖ పరంగా కేటాయించిన లక్ష్య సాధనలో అంకితభావంతో పని చేయాలన్నారు. మహిళా ఉద్యోగి తల్లిగా, ఉద్యోగిగా సేవలు అందించడం అంటే అదృష్టంగా భావించాలని ఆయన పేర్కొన్నారు.పూల రత్నమాల మాట్లాడుతూ తన విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది సహాయ, సహకారాలు మరువలేనివని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సంజీవ రావు, డిపిఆర్వో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, సిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన పోకిరీలు..

## భర్తతో బైక్‌పై వెళుతున్న మహిళకు వేధింపులు!

**ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో ఘటన**

**వరద నీరు నిలిచిన రోడ్డు మీద బైక్‌పై వెళుతున్న దంపతులకు దారుణ అనుభవం**

**దంపతులను చుట్టుముట్టి ఆకతాయిల వేధింపులు**

**మహిళపై రోడ్డుమీదున్న నీటిని దోసిళ్లతో ఎత్తిపోసి వికృతానందం**



లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లో లఖన్‌నవూలో తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. భారీగా వరద నీరు నిలిచిన స్థానిక తాజ్ హోటల్ బ్రిడ్జి మీద భర్తతో కలిసి బైక్‌పై వెళుతున్న ఓ మహిళను కొందరు ఆకతాయిలు దారుణంగా వేధించారు. రోడ్డుపై వరద నీటిని దోసిళ్లతో ఆమెపై ఎత్తిపోస్తూ రాక్షసానందం పొందారు. ఈ వికృత చర్య నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్న ఆమెను కొందరు వెనక నుంచి అసభ్యంగా తాకి ఇబ్బంది పెట్టారు. నీటిలో బైక్ నడపలేక వ్యక్తి ఇబ్బంది పడుతుంటే కొందరు వాహనాన్ని వెనక్కులాగి ఆ దంపతులు కింద పడిపోయేలా చేశారు. అయితే, పోలీసులు వెంటనే కలగజేసుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు. ఈ ఉదంతం నెట్టింట పెనుకలకలానికి దారి తీసింది. నడిరోడ్డుపై అందరూ చూస్తుండగా ఓ మహిళపై ఆమె భర్త ముందే అల్లరి మూకలు రెచ్చిపోయిన తీరు అనేక మందిని ఆందోళనకు గురి చేసింది. ఈ నేపథ్యంలో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# జగన్ అక్రమాలపై ఉక్కుపాదం



### అవినీతిని వెలికితీసే ప్రయత్నాల్లో బాబు

### దర్యాప్తులతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు

అమరావతి, : ఏపిలో టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. ఓ వైపు అవినీతిపై యుద్ధం చేస్తూనే..గత ప్రభుత్వ అరచకాలను బయటపెడుతూనే..అభివృద్ధిలో కీలక అడుగులు వేస్తోంది. అభివృద్ధి , సంక్షేమాన్ని కొనసాగిస్తూ..జగన్ అవినీతపై అంకుశం దింపుతోంది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాటున జరిగిన అవినీతి జరిగిన అవినీతి, అక్రమాల దోపిడీలు.. అంతకుమించి అనేలా పెరిగిపోయాయని గుర్తించింది. జగన్ ప్రభుత్వంఅవినీతిలో కూరుకుపోయిన అంశాలపై దృష్టి సారించింది. అందుకు బాధ్యులెవరో తేల్చే పనిలో పడింది. చంద్రబాబు సర్కార్ దూకుడుగా ముందుకెళ్తుండటంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ప్రభుత్వం మారాక దస్త్రాల దగ్ధం ఘటనలు ఇందుకు నిదర్శనం. అక్రమాలు లేకుంటే దస్త్రాలను దహనం చేయాల్సిన పనిలేదు. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం.. నిజాలు నిగ్గు తేల్చేందుకు విచారణకు ఆదేశిస్తోంది. మద్యం అక్రమాలపై సీఐడీ విచారణ.. మదనపల్లి దస్త్రాల దగ్ధంపై దర్యాప్తు.. టీడీఆర్ బాండ్లపైనా ఏసీబీ ఎంక్వైరీ.. రఘురామ కుట్ర ఫిర్యాదుపై విచారణ వేగవంతం.. ఇలా ఏపీలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం సంచలన నిర్ణయాలతో ముందుకెళ్తోంది. ఎక్కడ అవినీతి జరిగిందని అనుమానం వచ్చినా.. ఎవరు ఆరోపణలు చేసినా.. ఆఖరికి కుట్ర కోణం జరిగిందని అనుమానం ఉన్నా విచారణకు ఆదేశిస్తోంది. తప్పు చేసిన వారిని వదిలేదేలే అని హెచ్చరిస్తోంది.ప్రభుత్వం మారింది.. మంత్రులంతా రివ్యూలతో ఆఫీస్‌లకే పరిమితమ య్యారు. ఆ సమయంలో కృష్ణాజిల్లా యనమలకుదురు కట్టపై ప్రభుత్వ రికార్డులు తగలబెట్టిన ఘటన సంచలనం రేపింది. స్థానికులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కొంతమందిని పోలీసులకు అప్పగించారు. పీసీబీ, మైనింగ్ ఫైళ్లు కాలి బూడిదయ్యాయి. ఉన్నపళంగా కట్టపై ఎందుకిలా చేశారన్నది అంతుబట్టలేదు. యనమలకుదురు కట్టపై ఫైళ్ల దగ్ధం ఘటన మరువకముందే.. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంటలు చెలరేగాయి. రాత్రి పదకొండున్నర గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో కీలక కంప్యూటర్లు, దస్త్రాలన్నీ కాలిపోయాయి. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఆర్డీవో హరి ప్రసాద్‌తో పాటు 37 మంది సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించారు. కాల్‌డేటాపైనా ఆరాతీశారు. చుక్కల భూములు, 22ఏ ల్యాండ్స్, రిజర్వాయర్లకు సంబంధించిన భూములు, అసైన్మెంట్ ల్యాండ్స్‌కి సంబంధించిన రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయా? లేదా? అన్నది తేల్చే పనిలో పడ్డారు. సెలవు రోజున ఎవరి ప్రమేయంతో.. ఎందుకిలా చేశారన్నది మిస్టరీగా మారింది. ఈ ఎపిసోడ్‌పై డీజీపీ, సీఐడీ చీఫ్‌తో సహా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో పాటు డీఎస్పీలు, సీఐలతో కేసు వివరాలపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు గుంటూరులోని నగరం పాలెం పోలీసుల్ని ఆశ్రయించారు. గత ప్రభుత్వ హయాంలో రాజద్రోహం చట్టం కింద అరెస్టు చేసి వేధించారని ఆరోపించారాయన. మాజీ సీఎం జగన్‌తో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్‌కుమార్, మరికొందరు అధికారులపై ఫిర్యాదు చేశారు. 2021 మే 14న తనపై హత్యాయత్నం చేశారని.. రబ్బర్ బెల్ట్, లాఠీలతో కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రఘురామ నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. హత్యాయత్నం, తప్పుడు నివేదికలు, భయభ్రాంతులకు గురిచేయడం లాంటి అంశాలకు సంబంధించి వేర్వేరు సెక్షన్లు పెట్టారు. వీటిలో బెయిల్‌బుల్, నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్లు కూడా ఉన్నాయి. సిఐడి అధికారులపైనే కేసులు నమోదు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. లోతైన విచారణ తరువాత ఈడీకి కూడా సిఫార్సు చేస్తామని.. అసెంబ్లీ వేదికగా ప్రకటించారు సీఎం చంద్రబాబు. మద్యం అక్రమాలపై అసెంబ్లీలో ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మద్యం ధరలు పెంచి వచ్చిన వేలాది కోట్ల రూపాయాల సొమ్మును వైసీపీ నేతలు దోచుకుతిన్నారని ఆరోపించారు. పేదవాడి బలహీనతను ఆసరగా చేసుకుని నాణ్యత లేని లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చారన్నారు. వాటిని విచ్చలవిడిగా విక్రయించి.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారని మండిపడ్డారు. మద్యం అక్రమాలపై సీఐడి విచారణలో ఏం తేలనుందన్నది ఆసక్తిగా మారింది. ఇదే అసెంబ్లీలోనే టీడీఆర్ బాండ్లపైనా చర్చ జరిగింది. రాష్ట్రంలో 2019 నుంచి 24 వరకూ 3306 టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని.. దీనిపై శాఖాపరమైన చర్యలు, ఏసీబీ విచారణకు ఆదేశించామన్నారు మంత్రి నారాయణ. తణుకు పురపాలక సంఘంలో 61 బాండ్లు జారీ చేశారు. టీడీపీ హాయాంలో 6000 గజాలకు మాత్రమే బాండ్లు ఇచ్చారని గుర్తు చేశారు టీడీపీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ. గతంలో సంవత్సర కాలంలోనే లక్ష, 48వేల 400 గజాలు వరకూ బాండ్లు ఇచ్చారన్నారు. జగనన్న కాలనీ పేరుతో 25 కోట్లకు బాండ్లు ఇష్యూ చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సూత్రధారి ఎవరో తేల్చడంతో పాటు అధికారులపైనా చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# చివరిదశలో 'డబుల్' ఇండ్లు



**వనపర్తిలోనే అత్యధిక డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు**


**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

పెబ్బేరు, : పేదలకు బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేయించిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని మాజీ మంత్రి సిం గిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెబ్బేరు మండలంలోని పాతపల్లి, గుమ్మడం గ్రామాల్లో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తా ను మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి సీఎం కేసీఆర్‌ను ఒప్పించి గజ్వేల్ తరహాలో వనపర్తి నియోజకవర్గంలో అత్యధిక డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయించానన్నారు. ఈ నేపథ్యంలోనే గుమ్మడం గ్రామానికి వంద ఇండ్లు మం జూరు కాగా వాటి పనులు చివరి దశ ఉన్నాయన్నారు. పాతపల్లికి యాబై ఇండ్లు మంజూరు కాగా, అవి స్లాబ్ వరకు వచ్చి నిలిచిపోయాయని తెలిపా రు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించనం దునా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయి పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అసంపూ ర్తిగా నిలిచిన అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని తాను కలెక్ట ర్‌ను కలిసి విన్నవించానని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభు త్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరా రు. అలాగే పెబ్బేరులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు ఏర్పా టు చేసిన తులసీరాం ట్రేడర్స్ షాపును ఆయన ప్రారంభించారు. అలాగే చెలిమిల్లలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నాగశేషి అనే కార్యకర్తను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపిబాబు, ఎల్లారెడ్డి, నాయకులు మేకల ఎల్ల య్య, గోవిందునాయుడు, ఈశ్వర్, వీరస్వామిలు పాల్గొన్నారు.

## నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డకు తల్లిపాలు పట్టడం లేదు. ఉద్యోగాలు, బిజీలైఫ్, సౌందర్యం తగ్గ తుందనే అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నారు. డబ్బా పాల ప్రభావం శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత, గురించి తెలియజేయుటకు.. దాని వల్ల కలిగే ప్రయో జనాలపై అవగాహన కలిగించేందుకు ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు.

# శంషాబాద్ వద్ద మరో సిటీ నిర్మాణం !



హైదరాబాద్,: హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మాత్రమే కాదు శంషాబాద్ దగ్గర మరో నగర నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం శంషాబాద్ సమీపంలోని ముచ్చర్ల గ్రామం వద్ద అంతర్జాతీయ స్థాయిలో హెల్త్ హబ్ నిర్మించాలని నిర్ణయించిది. దీన్ని సైబరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. రేవంత్ రెడ్డి తన విజన్ ను అసెంబ్లీలో ప్రకటించారు. శంషాబాద్‌లోని ముచ్చర్ల సమీపంలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలని ఇటీవలే నిర్ణయం తీసుకున్నారు. గత పదేళ్లుగా హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు విదేశీ పేషెంట్ల రాక ఎక్కువగా ఉంది. ఆఫ్రికా దేశాలైన నైజీరియా, సూడాన్, మిడిలీస్ట్ దేశాలు ఒమన్, ఇరాక్, యెమన్ అలాగే బంగ్లాదేశ్, నేపాల్, ఆఫ్ఘన్ నుంచి కూడా రోగులు హైదరాబాద్ ఆస్పత్రులకు వస్తున్నారు. సంపన్న దేశాలైన అమెరికా, కెనడా, బ్రిటన్, రష్యా, ఆస్ట్రేలియా, చైనా వంటి దేశాల నుంచి కూడా మన భాగ్యనగరానికి వస్తున్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం లభిస్తూండటమే కారణం. కొన్నాళ్ల కిందటి ఇక్కడ నుంచి వైద్య సేవల కోసం కొంత మంది అమెరికాకు వెళ్లేవాళ్లు కానీ ఇప్పుడు అమెరికా, ఆఫ్రికా, గల్ఫ్ దేశాల నుంచి ట్రీట్‌మెంట్ కోసం వస్తున్నారు. ఇక పొరుగు దేశాల నుంచి వచ్చే వారి సంఖ్య లక్షల్లోనే ఉంటోంది. తక్కువ ఖర్చులో వీలైనంత మెరుగైన వైద్య సేవలు అందించడంలో హైదరాబాద్ ప్రపంచ గుర్తింపును పొందుతోందని ప్రభుత్వం చెబుతోంది. శంషాబాద్‌లోని ముచ్చర్ల వద్ద ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. అయితే గతంలో ఫార్మా సిటీకి భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చిన సమయంలో రైతులు ముందుకు రాలేదు. రైతులకు మేలు జరిగేలా% సైబరాబాద్ తరహాలో హెల్ సిటీ నిర్మిస్తారు కాబట్టి ..ఈ సారి ముందుకు వస్తారని భావిస్తున్నారు. మెడికల్ రంగంలో హైదరాబాద్ కు ఉన్న అడ్వాంటేజ్ ను ఉ పయోగించుకుని ప్రత్యేకంగా ఆరోగ్య రంగంలోని అన్ని విభాగాలతో ఓ సిటీని నిర్మించాలనుకోవడం సరికొత్త ఆలోచన అని మౌలిక సదుపాయాల రంగ ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మాటల్లోనే కాకుండా రేవంత్ చేతల్లో చూపిస్తే.. శంషాబాద్ వైపు..మరో వరల్డ్ క్లాస్ సిటీ రూపుదిద్దుకునే అవకాశం ఉంది.

# సుప్రీంకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్




### -ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్ట్1:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాం వరకు ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్లో బాణాసంచా కాల్చి మాదిగలు సుప్రీంకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంవిఎఫ్ రాష్ట్ర నాయకులు సోమారపు ఐలయ్య మాదిగ,మహంకాళి బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ...30 ఏళ్ల మాదిగల సుదీర్ఘ పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ జాతికే దేశంలో ఒక శుభ సూచికమన్నారు.దేశంలోనే అణగారినకులాలు వాటి ఉపకులాలు 70 ఏళ్లుగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడిపోయాయని,అలాంటి అణగారిని బతుకుల్లో వెలుగులు నింపాలని 1994 జులై 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పరచి మాదిగలను మాదిగ ఉపకులాలను చైతన్యపరిచి ఏబిసిడి వర్గీకరణ మాదిగల ఏకైక లక్ష్యంగా గత 30 ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి మాదిగ బిడ్డలు ఏబిసిడి వర్గీకరణ కోసం వారు అమూల్యమైన ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. ఆనాడు ఉద్యమ సందర్భంలో అధికారంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు ఏ,బి,సిడి వర్గీకరణకు అనుకూలించి రాష్ట్రపతి ద్వారా ఆమోదింపజేసి 2000 సంవత్సరం నుండి 2004 వరకు నాలుగేళ్లు రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని, ఆ రిజర్వేషన్ అమలు చేయడం మూలంగా మాదిగలు మాదిగ ఉపకులాలు 25 వేల మంది ఉద్యోగం సంపాదించడం జరిగిందన్నారు.అనంతరం రాష్ట్రంలో ఉన్న మాలలు వర్గీకరణను అడ్డుకొని రాజకీయ అండదండలతో దాదాపు 20 సంవత్సరాలు రిజర్వేషన్ సుప్రీం కోర్టులో అడ్డుకొని మాదిగలకు మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు.ఏ,బి,సి,డి వర్గీకరణ అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తానని ప్రకటించడం ముఖ్యమంత్రి ని మాదిగలు అభినందిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్ మాదిగ,జిల్లా కోఆర్డినేటర్ నకరకంటి వెంకన్న, మాదిగ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్,మాదిగ ఎమ్మెస్ ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బచ్చలి వెంకన్న మాదిగ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారి అశోక్,మాదిగ నాయకులు మందయాక మల్లు మాదిగ, ధర్మారం మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము

### -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది దర్శనం రామకృష్ణ




**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్ట్1:** మాదిగ హక్కుల దండోరా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధనకై ,మాదిగల అస్తిత్వం కొరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మాదిగల ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దండోరా ధర్నాను ఉద్దేశించి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది దర్శనం రామకృష్ణ మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలను చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పును యావత్ మాదిగ ,మాదిగ ఉపకులాల సమాజం స్వాగతిస్తుంది. గత 30 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా మాదిగల ఉద్యమ పోరాట ఫలితంగా ఈరోజు సుప్రీంకోర్టు మాదిగల ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వడం స్వాగతిస్తున్నాము, అలాగే వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు, నేతలు రాజకీయ పార్టీలు పార్లమెంటులో తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సాధన బిల్లును చట్ట రూపంలో పార్లమెంటులో ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము ధర్నా.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగ,శ్యామన్న, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలక రాజనర్సు,రాష్ట్ర యువజన అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ మాదిగ,జిల్లా తప్పెట్ల చాణిక్య,డి.నరేంద్ర శంకర్,డి.రాంబాబు,రాజకుమార్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### -సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేత

### -ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్



**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్ట్1:** కేసముద్రం మండలం కేసముద్రం పట్టణం లోని కిష్టాపురం కు చెందిన స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో సిబ్బంది గా పనిచేస్తున్న మైదం ప్రశాంత్ (అమ్ములు) బావ మేళ్లచెర్వు కిరణ్ ఆర్ఎంపి డాక్టర్ గుండెపోటుతో మరణించగా మృతుని భార్య రాధికను కూతుర్లు ఇవాంజలిన్, ఏంజెల్ లను,అత్త పద్మ ను,అమ్మా నాన్నలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం,నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు.మండల కేంద్రంలోని ఏ పేద కుటుంబమైన సరే ఆపదలో ఉన్నారని తెలియజేస్తే చాలు వెంటనే వారి ఫౌండేషన్ తరపున ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని, సేవా గుణం కలిగిన మంచి మనసున్న వ్యక్తి సమ్మన్నకి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారి నిస్వార్థమైన సేవలు మండల కేంద్రంలో ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ఇలాంటి వ్యక్తి ఏ పదవులు లేకపోయినా ఏది ఆశించకుండా తను చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారికి మా అండదండలు ఉంటాయని కిష్టాపురం వాసులు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,ఆగే రాము,జల్లంపల్లి శ్రీనివాస్,గుండే రాంచందర్, కొంగరి శీను అర్జున్,జల్లంపల్లి శ్రీను, నరేష్ యాకన్న,భాస్కర్, సౌందర్య,పూలమ్మ కనకలక్ష్మి,సుమలత, కవిత,సుశీల,యాకమ్మ, విజయ,కరుణ, బుచ్చమ్మ,మమత, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### -సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు కమ్మకోమటి నాగేశ్వరరావు డిమాండ్

### -తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా










**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు1:** కెసిఆర్ నిరవకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసింది. ఆర్ గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చింది, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు పూర్తిగా కా వస్తుంది ఇచ్చిన వాగ్దానాలు అమలులో తాత స్వరం కనిపిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండల తాసిల్దారు కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి. అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ఈ కింది డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణమే పూనుకోవాలని ఈ డిమాండ్ల సాధన కోసం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళన లో భాగంగా తిరుమలయపాలెం తాసిల్దార్ పీ.వీ రామకృష్ణ కి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అరులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికుల ప్రకటించిన 12000 జీవన భృతి వెంటనే అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలు అమలు చేయాలని. బోదకాలు బాధితులకు 6000 రూపాయలు పెంచాలని. ఉచితంగా మందులు. దోమతెరలు. బియ్యం. చెప్పులు. సబ్బులు తదితర వస్తువులను ప్రభుత్వం వారికి అందించాలని. బోదకాలు బాధితులకు శాతం పేరుతో పెన్షన్లు తగ్గిస్తున్నారని వాటి పెంచాలని. బోధవ్యాధి వ్యాపించకుండా నివారించాలని.గ్రామాలలో డెంగ్యూ. మలేరియా. టైఫాయిడ్ వ్యాధులు సోకకుండా అరికట్టాలని. దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఆగస్టు 8న చలో ఖమ్మం, 21న చలో హైదరాబాద్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు. ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్.పులుగుజ్జు వెంకటస్వామి. అరెంపల వెంకన్న. వెన్నబోయిన శ్రీనివాసరావు. గొడుగు విజయ్. బొమ్మ గాని వెంకన్న. మీగడ సత్యం. ఉడుగుల మధు. ఉన్నం నరేష్. తిమ్మిడి హనుమంతరావు గొర్రెపాటి వీరయ్య.బోదకాలు బాధితులు గొర్రెపాటి నాగమ్మ. పూలమ్మ. పేర్ల బిక్షం. జనక భద్రమ్మ. గజ్జి రుక్కమ్మ. గొర్రెపాటి మల్లమ్మ. నందిపాటి దుర్గమ్మ. మల్లె బోయిన కోటయ్య. పిడిఎస్ యు నాయకుడు తిమ్మిడి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయానికి సౌండ్ సిస్టంను విరాళంగా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే

### -మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి సహకారంతో సౌండ్ సిస్టంను అందజేత



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,ఆగస్టు1:** జడ్చర్ల మున్సిపాలిటీ బాదేపల్లి పాత బజార్ వద్ద పెద్ద గుట్ట పై వెలసిన శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి విరాళంగా ఇప్పించారు,ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులకు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రావణమాసం ఆరంభం నేపథ్యంలో శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయానికి సౌండ్ సిస్టంను విరాళంగా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి కి ఆలయం కమిటీ మరియు భక్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల మురళి,కావలి నరసింహ,కౌన్సిలర్ శశి కిరణ్ మాజీ మూడ డైరెక్టర్ శ్రీకాంత్,రాంరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అంజిబాబు,విక్కి,శివ ముదిరాజ్,నరేష్,సంతుచారి, భరత్,శ్రీను, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలలో పురుగుల నివారణకు పలు సూచనలు

### -ఆకస్మికంగా ఎరువుల షాపుల తనిఖీలు

**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్టు1:** మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు, ఎం లక్ష్మీనారాయణ వానకాలం 2024 పంట నమోదు పున పరిశీలన కార్యక్రమానికి హాజరై వివిధ పంటలను పరిశీలించారు, అందులో భాగంగా గురువారం కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో సందర్శించడం జరిగింది,వారు మాట్లాడుతూ ప్రస్తుతము పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉద్రుక్తి ఎక్కువగా గమనించినందున రైతు సోదరులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. రసం పీల్చే పురుగులైన పెనుబంక,తామర పురుగులు నివారణకు, మోనోక్రోటోప్రాస్ అను మందు ఒక లీటర్ నీటికి 1.6 ఎం ఎల్,లేదా ఎసిపెట్ ఒక లీటర్ నీటికి 1.5 గ్రాములు లేదా ఇమిడా క్లోపేడు అను మందు 0.5 ఎం.ఎల్ ఏదైనా ఒక మందు తోపాటు వేప నూనె 1500 పిపియం ఒక లీడర్ నీటికి 5 ఎం ఎల్ వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసి రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చునివారు తెలిపారు.అనంతరం కేసముద్రం మండలం లోని పలు ఎరువుల దుకాణాలను అకస్మితంగా తనిఖీ చేసి ఎరువులు, పురుగుమందుల రిజిస్టర్లు ఈపాస్ మిషను బ్యాలెన్స్ మరియు గోదాం బ్యాలెన్స్, ఇన్వాయిసులను మండల వ్యవసాధికారి కేసముద్రం బి వెంకన్న కలిసి తనిఖీ చేశారు, వారు మాట్లాడుతూ ప్రతి డీలరు ఎరువులు మరియు విత్తన,పురుగుల మందుల నియంత్రణ చట్టము కు లోబడి వ్యాపారం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, బి సుమన్ ,కె రవి వర్మ లు మరియు రైతులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవ అవగాహనా సదస్సు

### -తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యం



**తొలి అక్షరం/పెద్దవంగర,ఆగస్ట్1:** పెద్దవంగర గ్రామంలోని నాలుగవ సెంటర్ నాలుగో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా తల్లులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ అవగాహనా సదస్సు లో ఎంపీడీవో వేణుమాధవ్ మాట్లాడుతు తల్లిపాలే బిడ్డకు అమృతం వంటివి అని తెలియజేశారు సేంద్రీయ పద్ధతుల ద్వారా కూరగాయలను ఆకుకూరలను పెరటి తోటలను పెంచి మంచి ఆహారాన్ని తీసుకోవాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో ఎ సి డి పి ఓ ఇందిరమ్మ మాట్లాడుతూ ముర్రుపాల ఆవశ్యకత గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు వివరించారు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే కొనసాగించాలని తెలియజేశారు ఆరు నెలలు నిండిన తర్వాతే అనుబంధ ఆహారము శిశువుకు అందించాలని తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సత్యనారాయణ టీచర్స్ రంజిత్ రవికుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, శోభ. పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్.అంగన్వాడీ టీచర్ మంజుల, రేణుక. గర్భిణీలు బాలింతలు తల్లులు అంగన్వాడి ఆయా ఐలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు మూడు దశాబ్దాల కల ఫలించింది



**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్టు1:** గురువారం నాడు సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై వెలువరించిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో మంద కృ దాష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా సాగిన ఉద్యమం విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు.అన్యాయానికి గురైన వర్గాల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడుతుందనటానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును వెలువరించిన న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.రిజర్వేషన్లు అందుకోలేకపోయిన వర్గాలు నేడు అందుకుంటాయన్నారు.వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు వెలువడేంతవరకు ఎలాంటి నోటిఫికేషన్లు విడుదల చేయొద్దని పేర్కొన్నారు.వర్గీకరణ జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నియామకాల వంటి నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కొరకు సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే మినిస్టర్ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే దొంతి,మంత్రి బలరాం నాయక్



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్1: రైల్వే మినిస్టర్ అశ్విన్ వైష్ణవ్ ని కలిసిన నర్సంపేటశాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మహా-బాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ ని కలిసి నెక్కొండ రైల్వే స్టేషన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..అలాగే ఇంటర్సిటీ ఏక్స్ ప్రెస్ రైలును తిరిగి పునరుద్ధరించి శాశ్వతంగా ఆల్టింగ్ ఇవ్వాలని నెక్కొండ రైల్వే స్టేషన్ ఏడు మండలా ల ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రైల్వే స్టేషన్ కావడంతో నూతనం గా శాత వాహన,చార్మినార్,నవజీవన్,షిరిడి కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఏక్స్ ప్రెస్ లను నెక్కొండ లో హాల్టింగ్ ఇవ్వాల నీ కొరకు వినతి పత్రం అందించిన నర్సంపేటఎమ్మెల్యే దొంతిమాధవ రెడ్డి మరియు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి సానుకూలం గా స్పందిస్తూ జి.ఎం కి ఫోన్ చేసి వివ రాలు తెలుసుకొనిపరి ష్కరించాలని చెప్పడం జరిగింది.అదేవిధంగా నెక్కొండ రైల్వే స్టేషన్ లోని పలు సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ నియ మించాలనిచెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి గకిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు పర్వతగిరి మాజీ జెడ్పిటిసి సింగులాల్ తదితరులు పాల్గొన్నారు.


# బాచారంలో తల్లిపాల వారోత్సవాలు



**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్ట్1:** పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి సూపర్వైజర్ మంజుల వివరించారు వివరించారు.ఈ వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అంగన్వాడి టీచర్లు మంగ, సంధ్యారాణి తల్లులు, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీరోలు గ్రామపంచాయతీ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం

**-గ్రామపంచాయతీ పరిపాలనీ పట్టించుకునే నాధుడే కరువైపోయిండు**
**-పడకేసిన స్పెషల్ అధికారుల పరిపాలన**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్1:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని బీరోలు గ్రామ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం ఒకటి కాదు రెండు కాదు పదిదాక ఉన్నాయి.స్పెషల్ అధికారుల పరిపాలన పడకేసినట్టుగానే ఉంది. గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచులు,వార్డ్ నెంబర్ లేకపోవడంతో గ్రామపంచాయతీ పరిపాలన విభాగాన్ని పట్టించుకునే నాధుడే కరువైపోయిండు.స్పెషల్ ఆఫీసర్ ఎప్పుడొస్తాదో తెలియదు ఎప్పుడు పోతారో తెలియదు గ్రామాల్లో ప్రతి ఒక్క పని పడకేసినట్టుగానే ఉంది. ముఖ్యంగా వీధి కుక్కలు,కోతుల బెడద సామాన్య ప్రజలను ఇబ్బందులు గురి చేయడం జరుగుతుంది. గ్రామాలలో పట్టించుకునే అధికారులే లేరు దుకాణదారులు,పాఠశాల పిల్లలు ఈ కుక్కల,బెడతతో కోతుల అరాచకాలతో చిరు వ్యాపార దుకాణదారులు, ఆడపిల్లలు కుక్కలతో చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న కోతులను, కుక్కలను పట్టించుకున్నట్లు దాఖలాలే లేవు, గ్రామాలలో గ్రామ పంచాయతీల పరిపాలన విభాగాన్ని చూసుకునే సర్పంచులు ఉప సర్పంచ్,లేకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుపోయినట్లుగా పరిపాలన విభాగానికి సంబంధించినవి కూడా ఆ విధంగానే ఉండడం జరిగింది.కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన పరిస్థితులను సామాన్య ప్రజల పరిస్థితిలను గమనించి కోతులు,కుక్కలను,రోడ్లను సరిచేయాల్సిన బాధ్యత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ఎంతైనా ఉంది అని చెప్పి గ్రామీణ సామాన్య ప్రజలు వాపోతున్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల అమలుకై సుప్రీంకోర్టు తీర్పు పై హర్షం



**-మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ**
**-మందకృష్ణ కు దక్కిన విజయం**
**-సీనియర్ నాయకులు ద్రైద భద్రయ్య,జిల్లా దళిత సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య**

**తొలి అక్షరం/కురవి,ఆగస్ట్1:** 1994 జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం ఆవిర్భవించింది.ఆనాటి నుండి నేటి వరకు వర్గీకరణ కోసం గూడాల్లో పోరాటాలు నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి ఒకానొక దశలో పార్టీల వైఖరి మారుస్తూ అనేక ఒడిదుడుకులు,ధర్నాలు, రాస్తారోకోలు,నిరాహార దీక్షలు చేస్తూ గల్లి నుంచి ఢిల్లీ వరకు మా నాయకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు సాగాం.ఈరోజు సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడిల రిజర్వేషన్లు అమలుకై తీర్పు వెల్లడించడం...ఆ తీర్పుకు అనుకూలంగా రాష్ట్ర అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏర్పాటుకు హర్షనీయమని, స్వాగతిస్తున్నామని వర్గీకరణకు కృషి చేస్తామని పేర్కొనడం అభినందనీయం.అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, దళితరత్న దళిత సీనియర్ నాయకులు ద్రైద భద్రయ్య,మహబూబాబాద్ జిల్లా దళిత సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య లు మాట్లాడుతూ.. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించిన తమ నాయకునికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**-టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు**
**-30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది**
**-శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసింది**
**-ఎస్సీ వర్గీకరణతో అన్నీ వర్గాలు అభివృద్ధి చెందుతాయి**
**-వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది**





**తొలి అక్షరం/బయ్యారం,ఆగస్ట్1:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోమవరపు రవి మాదిగ ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,బాణాసంచలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమలి బిక్షపతి మాదిగ,గంట శ్రీనివాస్ మాదిగ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ బైండ్ల,పోతురాజు,రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30ఏళ్లు సుదీర్ఘమైనటువంటి శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందని మాదిగ మాదిగ ఉపకులాలకు చెందిన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్లల్లో అంది అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయని ఎలాంటి తారతమ్యం లేకుండా మాదిగ మాదిగ ఉపకులాలు 59 తెగలవారు హర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని వారన్నారు. అంతేకాదు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పోరాటంలో చాలా మంది అసువులు బాశారని.. వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బ తీసేందుకు ఎన్నో కుట్రలు చేశారని అయినా మొక్కవోని ధైర్యంతో ఏమాత్రం సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించమని, న్యాయం కోసం ఎమ్మార్పీఎస్కు అండగా నిలబడిన వారందరికీ ఈ విజయం అంకితమని తెలిపారు. సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు స్పందించి ఎస్సీ వర్గీకరణ తీర్పును ఆహ్వానిస్తున్నామని, దేశంలో అందరికంటే ముందు ఏ, బీ,సీ,డీ వర్గీకరణ తెలంగాణలో అమలు చేస్తామని, అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలుకు ఆర్డినెన్స్ తీసుకొస్తామని స్పష్టం చేసినందుకు యావత్ తెలంగాణ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంగేపొంగు శ్రీనివాస్ మాదిగ,మందుల గణేష్ మాదిగ,తుడుం రాజేష్ మాదిగ,మబ్బు ప్రశాంత్ మాదిగ,పోతురాజు అలెగ్జాండర్ మాదిగ,మరికంటి నరేష్ మాదిగ,కోట సుధాకంత్ మాదిగ, బైగళ్ల వీరబాబు మాదిగ,కొండ వెంకటేశ్వర్లు మాదిగ, సహదేవులు మాదిగ,మట్టె భద్రమ్మ మాదిగ,మట్టే పద్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై బిజెపి ఆధ్వర్యంలో కరెంటు ఏఈ ఆఫీస్ ముందు ధర్న



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్ట్1:** మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం గార్ల మండల కేంద్రములో కరెంట్ కోతలను నిరసిస్తూ గార్ల మండల కరెంట్ ఆఫీస్ ముందు బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి విమల్ కూమార్ జైన్,జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ లు పాల్గొని వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 7 నెలలుగా వరుసగా ప్రతి రోజు గంటకు 10 సార్లు కరెంటు కటింగ్ చేస్తు ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారుని,కాంగ్రెస్ పాలన అంటేనే కరెంట్ కోతలు ప్రభుత్వం అని ప్రభుత్వం పైన ద్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో చెప్పిన 24 గంటలు ఉచిత విద్యుత్ అంటే ఇదేనా ? కాంగ్రెస్ పార్టీ చెప్పిన మార్పు అంటే గంటకు 10 సార్లు కరెంటు కటింగ్ చేయడమేనా? అని కాంగ్రెస్ ప్రభుత్వాని ప్రశ్నించారు.ప్రతి రోజు గంటకు 10 సార్లు కరెంటు కటింగ్ చేయడం వల్లన రైతుల మోటార్లు మరియు విద్యుత్ గృహెూపకరణాలు ఫ్రిజ్ లు,కూలర్ లు,ఫ్యాన్ లు మొదలగున్నవి కాలిపోతున్నయాని గృహ జ్యోతి పథకం కింద కాంగ్రెస్ పార్టీ ఇచ్చే కానుక ఇదేనా ? అని ప్రశ్నించారు.గత 7 నెలలుగా ఏ ఒక్క రోజు ఒక గంట కూడా సక్రమంగా నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చిన దాఖలాలు లేవని,ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం..ఇలా గంటకి 10 సార్లు కరెంటు కటింగ్ చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను 24 గంటలు అందించాలని ప్రభూత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను,మండల జనరల్ సెక్రటరీ గుగులోతు దేవా,హరి నాయక్,మండల గిరిజన మోర్చ అధ్యక్షులు వీర్యా నాయక్,ఆజ్మీర రాము,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

**-బిజెపి,ఎస్సీ మోర్చా తొర్రూర్ డివిజన్ నాయకులు మంగళపల్లి యాకయ్య**





**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్ట్1:** ఎస్సీ,ఎస్టీ ఉప వర్గీకరణ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గురువారం సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను స్వాగతిస్తూ తొర్రూర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మంగళపల్లి యాకయ్య ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక చొరవ చూపి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా ఆలు పెరగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ..గత ముప్పై ఏళుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి గురువారం సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పునిచ్చింది అని తెలిపారు.ఈతీర్పు కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఎస్సీఉప వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా అలుపెరగని పోరాటం చేసిన యోధులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని,భావి తరాల భవిష్యత్తు కోసం వారు చేసిన పోరాటం అద్వితీయమైనదని,ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా హైదరాబాద్ కు వచ్చి ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికి, వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా ఉద్యమిస్తున్న మందక్రృష్ణ మాదిగతో భారీ బహిరంగ సభ లో పాల్గొని వర్గీకరణ కోసం కృషి చేస్తానని,ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ ఆగదు అని,వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందని ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక చొరవ చూపి వర్గీకరణ కల సాకారం కావడంలో కీలక భూమిక పోషించారు అని తెలిపారు.మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారలు కూడా వర్గీకరణ కోసం క్రృషి చేశారు అని వారికి ఎస్సీ ఎస్టీ వర్గాల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను అనుసరించి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్,గట్టు రాంబాబుగట్ల భరత్,కాగు నవీన్,గంధం రాజు,చెన్నోజు విజయ్ కుమార్,నడిగడ్డ సందీప్,శీలం శ్రీనాథ్,నర్కుటి ఛలపతి రాజ్,భూక్యా నాగేష్ నాయక్,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై భగ్గుమన్న..

# బిఆర్ఎస్ శ్రేణులు



**-తొరూర్ డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్ట్1:**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చిన సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నేడు తోరూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ తోరూర్ మండల,పట్టణ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,తొర్రూర్ మండల,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నలమస ప్రమోద్,కుర్ర శ్రీనివాస్,ఎన్నమనేని శ్రీనివాసరావు,మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకుష్,కల్లూరి కళావతి,మాదుగుల పుల్లమ్మ,గూగులోత్ శంకర్,మొగిలి మల్లేష్,జై సింగ్ చకిలేల మనిరాజ్,తుర్పటి రవి,పేర్ల జంపా,రాయిషెట్టి వెంకన్న,బిఆర్ఎస్వి స్టేట్ సెక్రెటరీ రాజేష్ నాయక్,బాలు నాయక్,మంగళపల్లి ఆశయ్య స్వామి నాయక్,కాలు నాయక్,కడెంయకన్న,రమేష్ కుమార్ నాయక్, వెంకటరెడ్డి,పులి వెంకన్న,మయూరి వెంకన్న,భూసని ఉప్పలయ్య,బొలగాని వెంకన్న,కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నరు.

# 30 ఏళ్ల శాంతియుత సుదీర్ఘ పోరాటం ఫలించింది

**-ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూల తీర్పు**
**-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరి న రోజు**



**తొలి అక్షరం/బయ్యారం,ఆగస్ట్1:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయం నెరవేరిన రోజు అని ఎస్సీ మాదిగ కులానికి చెందిన కొంతమంది ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సత్కరించారు సుప్రీంకోర్టులో వెలువడిన తీర్పు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ గంధంపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో బాణాసంచ పేల్చుకొని సంబరాలు చేశారు.సుదీర్ఘ పోరాటం వల్ల ఎస్సీ వర్గీకరణ ఏర్పడిందని దీనివల్ల 59 ఉపకులాలకు న్యాయం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు సుదీర్ఘమైనటువంటి శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందని మాదిగ మాదిగ ఉపకులాలకు చెందిన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్లల్లో అంది అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దళిత రత్న పుల్లూరి బాలరాజు మాట్లాడుతూ ఎస్సీ మాదిగలపై ఎంతో వివక్షత ఏర్పడి అభివృద్ధి నోచుకోక అన్ని రంగాల్లో వెనుకబడి చాలా ఇబ్బందులు పడ్డామని ఈ వర్గీకరణతో మా చదువుకున్న బిడ్డలు అన్ని రంగాల్లో వారి హక్కులతో ముందు ముందు అభివృద్ధి చెందుతారని ఆనందం వ్యక్తం చేశారు.అంబేద్కర్ లేకుంటే ఏమైపోయే వాళ్ళము ఏ చీకటి మమ్మల్ని కమ్మును అని ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు మెజార్టీ బై మైనార్టీలో ఏడుగురుకు ఆరుగురు సానుకూలత రావటం వల్ల వర్గీకరణకు న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దళితరత్న పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్,పుల్లూరు సుధాకర్,సత్యం పుల్లూరి వీరయ్య,ఇమ్మడి ప్రసాద్,పల్లె పొంగు ఉపేందర్,సురేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్ర

**-తెలుసుకో సర్వాయి పాపన్న చరిత్ర**
**-గౌడ సంఘం గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్**



**తొలి అక్షర/నర్సింహులపేట,ఆగస్ట్1:** మండలలో ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆగస్టు 2వ తారీకు నుండి 18 వ తారీకు వరకు జరగబోయే గీతన్నల చైతన్య యాత్రకు నర్సింహులపేట మండల కేంద్ర గ్రామ కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్ స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి గీతన్నల చైతన్య యాత్రలో పాల్పంచుకోవాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేసి కోరడం జరిగింది.అదేవిధంగా గీత కార్మికుల చైతన్యయాత్ర విజయవంతంగా జరగడానికి, గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బైకు ర్యాలీకి మరియు అదే విధంగా ఇతర కార్యక్రమాలకి పర్మిషన్ కోరడం జరిగింది.దీనికి స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి చాలా అవసరమని సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్ స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, గౌడ కులస్తులు,ముఖ్యంగా గౌడ యువకులు చురుకుగా ఈ ర్యాలీలో పాలుపంచుకొని గీతన్నల చైతన్య యాత్రను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.